


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
## అన్నమయ్య
పేజీలు 8
సోమవారం | 11 ఆగష్టు 2025




# టిడిపి గెలుపు... ఒంటిమిట్ట అభివృద్ధికి మలుపు

ఒంటిమిట్ట Z.P.T.C ఉప ఎన్నికలో

తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థికి

**సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి**

**అఖండ మెజార్టీతో గెలిపించవసిందిగా ప్రార్థన**




**చమర్తి జగన్‌మోహన్ రాజు**

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు

**సైకిల్ కి ఓటేయండి,,, అభివృద్ధిని ఆహ్వానించండి,,,,**

1.పింఛన్ల పెంపు 2. దీపం పథకం 3. తల్లికి వందనం
4. అన్నదాత సుఖీభవ 5. డీఎస్సీ అమలు, కానిస్టేబుల్ ఉద్యోగాలు
6. ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణం
7. చేనేతలను 200 యూనిట్లు ఉచిత కరెంటు..

**ఒంటిమిట్ట మండల జడ్పీటిసి ఉప ఎన్నికల బ్యాలెట్ నమూనా**

| వరుస. నెం | అభ్యర్థి పేరు | అభ్యర్థికి కేటాయించిన గుర్తు |
|---|---|---|
| 1 | | |
| 2 | | |
| 3 | ముద్దు కృష్ణ రెడ్డి అద్దలూరి |  |
| 4 | | |
| 5 | | |
| 6 | | |

ముద్దుకృష్ణారెడ్డి
అద్దలూరి కి
మీ అమూల్యమైన
ఓటు వేసి
గెలిపించవలసిందిగా
మనవి.



**పోలింగ్ తేది : మంగళవారం 12-08-2025**

**సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం - అభివృద్ధికి పాటుపడదాం**

# ముద్దు కృష్ణారెడ్డి

## తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థి

# అప్పుడు ఇచ్చారు ఇప్పుడు మరచారా

### తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్లకు బిల్లులు పడక ఇక్కట్లు



**చిట్వేలి ,మేజర్ న్యూస్ :** ఎన్నో ప్రయాసాలు పడి పేద మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వాలు అందిస్తున్న గృహాలను నిర్మించుకోవాలని ఎంతో ఆశతో ఉన్న వారికి 2014లో అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం చిట్వేలి మండలంలో ఇండ్లను మంజూరు చేసింది ఇంటి నిర్మాణాలు మొదలు పెట్టాలని చెప్పింది. అదేవిధంగా పేదలకు వరంగా భావించిన పేద మధ్యతరగతి కుటుంబాలు కొందరు బేస్ మట్టాలు వేశారు. మరికొందరు గోడలు పూర్తి చేశారు. మరికొందరు స్లాపులు వేశారు. సుమారు 300 పైచిలుకు గృహాలకు అప్పటినుండి ఇప్పటివరకు బిల్లులు అందక ఆ కుటుంబాలు ఇంటిలోకి పోలేక గుడిసెల్లోనే మగ్గుతున్నారు. మరికొందరు అద్దె ఇంట్లో అద్దె కట్టలేక ఇబ్బందులు పడే ఇక్కట్లు ఆ భగవంతుడికి ఎరుకని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019 నుండి వచ్చిన ప్రభుత్వం వైసిపి నుండి తెలుగుదేశంలో అందించిన ఇళ్లకు సహకారం అందక ఐదు సంవత్సరాల పాటు వేచి చూశారు. ఒక్క రూపాయి కూడా ఇంటి నిర్మాణానికి బిల్లులు మంజూరు చేయక పెండింగ్లో పడిపోయాయని ఇక్కట్లు ఎదుర్కొన్న గృహ నిర్మాణ యజమానులు తెచ్చుకున్న అప్పులు తీర్చలేక నానా తిప్పలు పడ్డారు. 2004లో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్డిఏ కూటమిలా ఏర్పడింది. ఇప్పుడైనా నిలిచిన ఇండ్లకు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు నిధులు మంజూరు చేస్తారేమో అని ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది. ఇండ్లు లేని వారు ఇండ్లు నిర్మించుకునేందుకు సహకరించాల్సిన ప్రభుత్వాలు కక్ష సాధింపులు చేశాయని విమర్శలు ఐదు సంవత్సరాలు పాటు నిలిచిపోయాయి. హమ్మయ్య కూటమి ప్రభుత్వం వచ్చింది ఆగిపోయిన ఇండ్లు తిరిగిపునర్మాణంచేపడుదాంఅనుకుంటే ఇంతవరకు పెండింగ్లో ఉన్న బిల్లులు అలాగే ఉన్నట్లు హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. ఇళ్ల నిర్మాణాలు ఆగిన వారు అధికారులను అడిగితే మాదేముంది ప్రభుత్వం ఇస్తే నీకు తిరిగి బిల్లులు మంజూరు చేస్తామని చెబుతున్నారని ర్మాణ యజమానులు వారి ఆవేదనను తెలిపారు. అప్పటి నిర్మాణాలలో ఎక్కువ శాతం ఎస్ టి, ఎస్సీ, బీసీలు, ఎక్కువగా ఉన్నట్లులెక్కలుచెబుతున్నాయి. వీరితో పాటు పలు వర్గాల ప్రజలు కూడా మధ్యతరగతి కుటుంబాలు ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం మాపై దృష్టి పెట్టి మాపై దయవుంచి అప్పుడు మీరు ఇచ్చిన ఇండ్ల నిర్మాణానికి త్వరగా నిధులు విడుదల చేయాలని అప్పటి ఇండ్ల నిర్మాణ యజమానులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



# అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ విమర్శలు
- పెంచుపాడులో బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ కార్యక్రమం

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని, ముఖ్యంగా వ్యవసాయ రంగం సంక్షోభంలోఉందని,రైతులకు సకాలంలో యూరియా, విత్తనాలు పంపిణీ చేయడంలో చేతులెత్తేసిందని రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యంచేసిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. ఆదివారం మదనపల్లె మండలం బొమ్మన చెరువు,పెంచుపాడులో వైసిపి మదనపల్లి మండల అధ్యక్షుడు,సర్పంచ్ దండు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు. ఇందులో భాగంగా స్థానిక ప్రజల తో మమేకమై గతంలో జగన్మోహన్ రెడ్డి నేతృ త్వంలోని వైసిపి ప్రభుత్వంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులకు జరిగిన మంచిని వివ రించారు. కూటమి ఏడాదిన్నర పాలనలో ఇప్పటి వరకు సూపర్ సిక్స్ అమలు చేయకపోగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. స్థానిక ప్రజల నుండి కూడా కూటమి ప్రభు త్వంపైన



విమర్శలు వచ్చాయి.అనంతరం నిస్సార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ యూరియా కొరత మరియు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శలు గుప్పించారు.రైతును రాజుగా చూడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పంటవిత్తనం వేసిన దగ్గర నుండి పంటకు మద్దతు ధర వచ్చేవరకు రైతన్నలకు జగన్ సర్కారు భరోసాగా ఉండేదన్నారు.రైతులకు కావలసిన యూరియా కేటాయింపు విషయంలో డిమాండుకు సరిపడా సప్లై లేదని మండిపడ్డారు. రాజకీయాల్లో 40 సంవత్సరాలు అనుభవం ఉందని సంపద సృష్టిస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పిన చంద్రబాబు రైతన్నకు కావలసిన యూరియా సరఫరా చేయలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.మరోవైపు రామ సముద్రం – మదనపల్లె రోడ్డు డబుల్ రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఐదేళ్ల కాలం సరిపోదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ దండు కరుణాకర్ రెడ్డి,శాలమ్మ,సీనియర్ నాయకులు దండు కృష్ణారెడ్డి,మనోహర్,మజ్జిగ కేశవ,రామ చంద్ర, సుబ్బలక్ష్మి,ఈశ్వర్, కొత్తపల్లె మహేష్ బాబ,శ్రీకాంత్,మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజ్ చిన్న పిల్లల హాస్పిటల్లో ఉచిత మెగా వైద్య శిబిరం

### శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు అధికంగా నివాసం ఉండే రాయచోటి పట్టణంలో రోటరీ క్లబ్ మరియు రాజ్ చిన్న పిల్లల హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు పిల్లలకు ఉచితంగా వైద్యం మరియు వైద్య పరీక్షలు మరియు మందులు ఉచితంగా అందజేశారు. ఈ శిబిరానికి హైదరాబాదు నుంచి డాక్టర్ వంగవీటి శరత్ చంద్ర మరియు రాజ్ చిన్నపిల్లల హాస్పిటల్ డాక్టర్ చక్రాల రాజ్ కుమార్ ఈ శిబిరం నందు పిల్లలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని రోటరీ క్లబ్వారిని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శాలువ కప్పి సన్మానం చేసి అభినందించారు. అనంతరం రోటరీ క్లబ్ వారు మరియు డాక్టర్ రాజ్ కుమార్ ప్రసాద్ బాబుకి శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులుప్రకాష్,సెక్రటరీమహేష్ రాజు , ట్రెజరర్ సూర్య ప్రకాష్ , డిస్టిక్ ఆఫీసర్ కృష్ణదేవరాయలు, సురేష్ కుమార్, రియా జుద్దీన్,అష్రఫ్ అలీ, జోషి, మనోజ్కుమార్,సభ్యులు,రూపేష్ ,సురేష్, మహ్మద్ హుస్సేన్,టీడీపీనాయకులు సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, కేసీ ప్రసాద్, బడిశెట్టి రవి, వాకా వాసు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన చమర్తి మహేష్ రాజు



**రాయచోటి,మేజర్న్యూస్ :** రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటి సారిగా అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి. వి.మాధవ్ కు బీజేపీ నాయకులు చమర్తి మహేష్ రాజు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహేష్ రాజు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులకు ఘన స్వాగతం పలకడం ఎంతో ఆనందం కలిగిస్తుందని, భవిష్యత్తులో అన్నమయ్య జిల్లాలో బిజెపిని బలోపేతం చేస్తూ భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

# విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం కొత్త మసీదు వీధి నందు సమాజసేవకుడు సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు సయ్యద్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యురాలు డా. నూరి పర్వీన్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్క యువత ముందుకు వచ్చి రక్తదానం చేస్తే రక్త కొరత అనేది ఉండదు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సలాం అబ్దుల్ కలాం సంస్థ అధ్యక్షులు మాస్ మస్తాన్, టీచర్ అబూబకర్, షరీఫ్, అంజద్ బాషా, నరసింహ, సాంబ, సేవల నాయక్, నయీమ్, షోయబ్, ముజీబుర్రహ్మాన్, గణేష్, రజ్జాక్, సలీం, జలీల్ , అయ్యూబ్,హామీద్, ఉమర్,ఫయాజ్, సమి, నదీమ్, అస్లాం, అబ్బాస్, బాబ్జి దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వెంకటేష్, నరేష్, సులోచన పాల్గొన్నారు.

# వినాయక స్వామి ఆలయానికి భూమి పూజ

**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :** మంగంపేట ఆర్ ఆర్ 1 గ్రామంలో శ్రీ వినాయక స్వామి ఆలయానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హాజరైన అనంతరం మంగంపేట ఆర్ ఆర్1గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీ గణపతి దేవస్థానం నూతన నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో వేద మంత్రాల మధ్య భూమి పూజ కార్యక్రమం రంగ రంగ వైభవంగా జరగగా గ్రామ పెద్దలు భక్తులు మహిళలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అతిథులు గణపతి దేవునిఆశీర్వాదంతోఆలయంత్వరితగతిననిర్మాణంపూర్తిచేయాలని ఆకాంక్షించారు.ముక్కారూపానందరెడ్డి,అరవ శ్రీధర్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయుకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దేశానికి రక్షణగా నిలబడేది,నిలిచేది కమ్యూనిస్టులే

- రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కూటమి సర్కార్ వైఫల్యం - అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** దేశానికి రక్షణగా నిలబడింది,నిలిచేది కమ్యూనిస్టులు మాత్రమేనని ఆదివారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రెండవ మహాసభల ప్రారంభ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు.బహిరంగ సభను ఉద్దేశించి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ దేశ సంపదనంతా కార్పొరేట్ రంగాలకు దోచిపెడుతున్నారని,స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ప్రజల సొమ్ముతో నిర్మితమైనటువంటి ఎల్ఐసి రైల్వే విమానం ఓడరేవులు రోడ్లు బ్యాంకులు బిఎస్ఎన్ఎల్ ఇలా అన్నింటిని అదానీ,అంబానీలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని మోడీ పరిపాలనలో ఈ దేశంలో ఒక్క ఉపాధి అవకాశం కూడా దొరకలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట ఏమైంది మోడీ అని ఆయన ప్రశ్నించారు.కార్పొరేట్ రంగాల వారికి 16 లక్షల 50 కోట్లు బ్యాంకు రుణాలు మాఫీ చేశారని దేశప్రజల సొమ్మును కార్పొరేట్ రంగాలు వారు స్వదేశంలో దోచుకున్న సొమ్ము విదేశాల్లో దాచుకుంటున్నారని ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంటులో తెరవండి 15 లక్షల వేస్తానని చెప్పిన మాట ఏమైందని, మరోపక్క దేశంలో 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తానని ప్రశ్నించే గొంతుకులను ప్రతి ఒక్కరిని మావోయిస్టులుగా ముద్రవేసి హతమారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ సమగ్రతపైన లేని చిత్తశుద్ధి ప్రశ్నించే గొంతుకులపై పెడుతున్నారని దేశంలోని ప్రజలు మేధావి వర్గం దేశ అభివృద్ధి కోరుతూ ఉంటే దేశాన్ని పరిపాలించే వారు మాత్రం దేశభక్తి పేరుతో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి దేశ పురోగతికి అడుగులు వేస్తున్నారని,ఇవన్నీ ఒక ఎత్తయితే కేంద్ర ప్రభుత్వానికి 400 పార్లమెంట్ సీట్లు ఇస్తే బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తా మని,మార్చి మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని చూస్తున్నారన్నారు.ప్రశ్నించే గొంతులను ఉద్యోగ అడిగే హక్కును ప్రజలను స్వేచ్ఛగా జీవించే హక్కులను కాలరాస్తూ మనుధర్మశాసస్త్రాన్ని దేశ ప్రజలపైన రుద్దే ప్రయత్నం చేసే విధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని,కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో ఘోర వైఫల్యం చెందిందని సంవత్సరానికి రెండు కోట్ల నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించిందో పార్లమెంట్ సాక్షిగా ప్రకటించడం చేయాలన్నారు.భేటి బచావో బేటి పడావో అనే నినాదం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ ఇవ్వడంలో చేతులెత్తేసిందని 8 సంవత్సరాల పసిపాపను నలుగురు ఒక గుడిలో 8 రోజులపాటు ఘోరంగా మానభంగం చేస్తే ఆ దుర్మార్గులకి మద్దతుగా ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ అండగా నిలబడి రేపిస్టులకు మద్దతు నివ్వడం ఘోర వైఫల్యమని ఒకపక్క మణిపూరులో రాసుకున్న అల్లర్లను ఆపడంలో ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని,ఆడవారిని నగ్నంగా రోడ్లపై పోలీసులు లాఠీలతో కొట్టుకుంటూ తీసుకుపోతుంటే కేంద్ర ప్రభుత్వం కళ్లు తెలుసుకొని నిద్రపోతుందని ఎద్దేవా చేశారు.నరేంద్ర మోడీ ప్రశ్నిస్తే దేశద్రోహులంటున్నారని దేశభక్తి బిజెపి మాత్రమే ఉందని చెప్పడం చాలా విడ్డూరమని,ఈ దేశ స్వాతంత్రం కోసం కమ్యూనిస్టులు దేశంలో ఉన్న జైళ్లలో మగ్గారని బిజెపి వాళ్లు,ఆర్ఎస్ఎస్ వారు ఏ జైల్లో ఉన్నారో చెప్పగలరా అని ప్రశ్నించారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఒకపక్క నాశనం చేస్తూ వస్తే దానికి వత్తాసు పాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి భజన చేయడం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడదని,కేంద్ర ప్రభుత్వం ఆడిస్తున్న తోలుబొమ్మలా రాష్ట్ర ప్రభుత్వం ఆడుతుందని రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అవి ఇవ్వకుండా కాలయాపన చేస్తుంటే,తిరిగి రెండోసారి అమరావతి అభివృద్ధి కోసం శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆహ్వానించడం సిగ్గుచేటన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు పెంచడంపైన స్మార్ట్ మీటర్ల మీద తీరువ వ్యతిరేకత కనిపించిన బాబు ఇప్పుడు ఆ స్మార్ట్ మీటర్లకు,విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజల మీద మోపడంలో వెనుకడుగు వేయడం లేదని స్మార్ట్ మీటర్లు ఇంటికి బిగిస్తే వాటిని పగలగొట్టమని ప్రతిపక్ష హోదాలో ప్రజలకు ఇచ్చిన పిలుపును ఇప్పుడు స్మార్ట్ మీటర్లకు అనుమతులు ఎలా ఇచ్చారో బాబు సమాధానం ప్రజలకు చెప్పాలన్నారు.గతంలో విద్యుత్ చార్జీల పెంపుదలలో విద్యుత్ బషీర్ బాగ్ ఉద్యమాన్ని తిరిగి చంద్రబాబుకి గుర్తుచేయాల్సి వస్తుందని,ప్రకృతి సంపదగా ప్రజల ఆహ్లాదకరంగా ఉండడానికి ఉండే హర్సిలీహిల్స్ ను రాందేవ్ బాబా ఒక్క ఇంచు ఇచ్చిన సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజీని సాధించుకొని జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు.ఈ బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు అధ్యక్షత వహించక ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జల్లా విశ్వనాధ్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్,ప్రజా నాట్యమండలిరాష్ట్రప్రధానకార్యదర్శి చిన్నం పెంచలయ్య, కార్యవర్గ సభ్యులు తోపు కిష్టప్ప,టి.రాధాకృష్ణ సాంబశివ మురళి,మనోహర్‌రెడ్డి,సిద్ధిగాళ్లశ్రీనివాసులు, ఎం.శివరామ కృష్ణ,దేవర,జ్యోతి,చిన్నయ్య,మండెం సుధీర్,సుమిత్రమ్మ కోటేశ్వరరావు,టి.ఎల్ వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రాజశేఖర్,జక్కల వెంకటేష్,సిపిఐ నాయకులు సలీం బాషా,వేణుగోపాల్ రెడ్డి,రెడ్డి శేఖర్,నరేష్, మోహన్ రెడ్డి,దేవా,తిరుమల తదితరులు పాల్గొన్నారు.బహిరంగ సభకు ముందు మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ మీదుగా శ్రీకృష్ణ సర్కిల్ వరకు జెండాలతో వందలాదిమంది కమ్యూనిస్టులు కదం తొక్కారు.




# అన్నా,చెల్లెలి అనురాగానికి ప్రతీక రక్షాబంధన్

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి - పెద్దఎత్తున తరలివచ్చి రాఖీలు కట్టిన మహిళలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నా,చెల్లెలి అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం రాత్రి ఎమ్మెల్యే నివాసం వద్ద రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలోని మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యేకి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ఆడబిడ్డలకు అండగా ఉంటానని, మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తోందని వెల్లడించారు.అక్కచెల్లెమ్మ అందరూ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో ఉండాలని అక్షింతలతో దీవించారు.మహిళలంతా ఎమ్మెల్యే ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ తమకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే అన్నలా అండగా ఉంటారన్నారు. నియోజకవర్గంలో మహిళా సంక్షేమానికి నిర్విరామంగా పనిచేస్తున్నారని కొనియాడారు.ఆయన నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని,ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, డి.రమేష్ రెడ్డి,జీవి నాయుడు,కె.వి.నాగరాజు,చల్లా చలపతి,సురేష్,పెద్దఎత్తున మహిళలు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# పుల్లంపేట మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ కన్నుమూత



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం మండల వ్యవసాయ అధికారి కుర్నూతల శ్రీకర్ కొంచెం నలతగా ఉందని హాస్పిటల్ చెకప్ వెళ్లగాఆరోగ్యంమరికొంచెంక్షీణిం చడం తోఅడ్మిట్అయ్యిగతనాలుగు రోజులుగా తిరుపతి బాలాజీ మెడికల్ కాలేజీ హాస్పిటల్లోనందుచికిత్సచేయించుకుంటూ అనారోగ్య రీత్యా నిన్నటి దినం 10-8-202 నమరణించడంజరిగిందిరేపు వారి స్వగ్రామం చౌటపల్లి, లక్కిరెడ్డిపల్లి మండలము నందు దహనసంస్కారములు నిర్వహించబడుననికుటుంబ సభ్యులు తెలియజేశారు.

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించండి

రాచపల్లిలో ఇంటింటి ప్రచారంలో మంత్రి,రాంప్రసాద్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు మీ అమూల్యమైన ఓటును ఈనెల 12వ తేదీన జరగబోయే ఉప ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వేయించి ముద్దు కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది, కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తల్లికి వందనం, రైతులకు రైతు భరోసా, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, ఒంటిమిట్ట మండలం ఎంపీపీ ప్రతినిధి సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి నాయకులు కాడే శ్రీనివాసులు నాయుడు, ఎంవి రమణ, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పెనగలూరు శ్రీనివాసులు, (ట్రాన్స్ఫారం శ్రీను ) మహేష్ రాజు, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, సురేష్ రాజు, జగన్మోహన్ రాజు, శ్రీనివాసరాజు, సుధాకర్ రాజు, కుడమలూరు రమణ, చెన్నయ్య, శివశంకర్, రాజశేఖర్, భాకరాపేటయూత్,కాడేరెడ్డయ్యనాయుడు,నరేష్ నాయుడు, వెంకటసుబ్బయ్య, రమణారెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు









సూర్య
www.suryaa.com
సోమవారం
11 ఆగస్టు 2025

# మిత్రధర్మం పాటిస్తూ... బిజేపిని బలోపేతం చేస్తాం

■ ప్రపంచాదినేతగా ఎదిగిన నరేంద్ర మోదీ ■ అరాచక పాలన వల్ల ఎంపి మిథున్ రెడ్డి జైలుకు ■ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి సత్తా చాటాలి ■ బిజేపి మైనార్టీలకు వ్యతిరేకం కాదు
■ జై శ్రీరాం ముస్లింలకు వ్యతిరేక నినాదం కాదు ■ కూటమితో కలసి అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తాం ■ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతో మిత్రధర్మం పాటిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని సాయి శుభ కళ్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా బిజేపి విసృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంతకు ముందు పట్టణంలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో ఎస్ఎన్ కాలనీ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేలాది మంది బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రహదారులు అన్ని కషాయ రంగులోకి మారాయి. అడుగడుగునా రాష్ట్ర అధ్యక్షునికి మహిళలు నీరాజనాలు, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అంతే కాకుండా రాష్ట్ర అధ్యక్షుని పుట్టిన రోజు సందర్భంగా బంగ్లా సమీపంలో భారీ కేక్ ను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా క్రేన్ సహాయంతో భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భారీగా పోలీసులను మోహరింప చేశారు. ప్రతి ఒక్క కూడలిలో భారీగా పోలీసులను ఏర్పాటు చేసి ర్యాలీని దిగ్విజయం చేశారు. అనంతరం సారథ్యం సభలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బిజేపి ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కదం కదం తొక్కుతూ ముందుకు సాగాలన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన ఇంటికి వచ్చాడని తెలియజేయాలన్నా రు. ఎందుకంటే జలజీవన్ మిషన్ ద్వారా నీరు, ఉచిత బియ్యం, రోడ్లు, ఇల్లు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, వైద్య శాలలు, ప్రతి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలకు 2 నుంచి 10 కోట్లు నిధులు విడుదల చేస్తున్నార న్నారు. ఈ విధంగా నరేంద్ర మోదీ సంక్షేమం కోసం నిధులు విడుదల చేస్తున్నారంటే మోదీ మన ఇంటికి వచ్చినట్లేనని ఆయన తెలిపారు. అంతే కాకుండా నరేంద్ర మోదీ ప్రపంచాదినేతగా ఎదిగారని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో బిజేపి జెండా రెప రెపలాడాల న్నారు. జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ప్రతి గ్రామంలో జెండా ఎగురేసే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. త్వరలో మన ఊరు మన జెండా అవిష్కృతం అవుతుంద న్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ఏమ్మెల్యేలతో మాట్లాడి బిజేపి నాయకులకు, కార్యకర్తలకు ప్రతి సమా వేశాల్లో గౌరవం, గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక ముఖ్యంగా త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలు వార్డు మెంబర్లు, ఎంపిటిసి,



జడ్పీటిసి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బిజేపి పార్టీ నేతలు పోటీ చేసి గెలవాలన్నారు. ప్రజా నాయకుడిగా తయార యినప్పుడేసమాజంలగౌరవం, గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్క పార్టీ మన వైపు చూస్తుందన్నారు. అందరిని కలుపుకుని పోయే పార్టీ ఒక్క భారతీయ జనతా పార్టీ అని ఆయన గుర్తు చేశారు. రాజీ లేకుండా నిజాయితీగా రాజకీయాలు చేయాలన్నారు. ఏ రాష్ట్రంలో అయిన ముస్లింలకు వివక్షత జరిగిందా అని అయన ప్రశ్నించారు. ముస్లింలకు బిజేపి పార్టీ వ్యతిరేకం కాదని ప్రతి ఒక్క ముస్లింసోదరులుబిజేపి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. జై శ్రీరాం ముస్లింలకు వ్యతిరేక నినాదం కాదని గుర్తు చేశారు. ఫహల్గామ్‌లో26మందిభారతీయులను ఉగ్రవాదు లుకాల్చితేఅందుకు ప్రతీకారంగా నరేంద్ర మోదీ ఆపరేషన్ సింధూ పేరిట ఈ చర్యలకు పాల్పడిన వారందరిని మట్టు పెట్టడం జరిగిందన్నారు. భారత్ పై కాలు రువ్వాలంటే ప్రతి ఒక్క దేశం వెనుకడుగు వేస్తుందన్నారు. ఎందుకంటే నరేంద్ర మోదీ అంటే ప్రతి ఒక్క దేశానికి భయం. కూటమి ప్రభు త్వంతో కలసి రాయలసీమలో హంద్రీనీవా





ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.

**రాహుల్ గాంధీకి మతి భ్రమించింది: మాజీ ముఖ్యమంత్రి**

రాహుల్‌గాంధీకి మతి భ్రమించిందని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని నిర్వహించిన సారథ్యం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రజల సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలో బిజేపి పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో బిజేపి పార్టీ రిగ్గింగ్ కు పాల్పడి 3వ సారీ అధికారంలో వచ్చిందని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2014, 2019, 2024లో బిజేపికి ప్రజలు అత్యధిక స్థానాలు కల్పించారని తెలిపారు. బెంగళూరులోని మహదేవ పూర అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పరి శీలించడానికి సుమారు ఆరు మాసాలు పట్టిందని ఎందు కంటే ఆ పార్టీకి కార్యకర్తలు లేరన్నారు. మహదేవపూర ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగి ఉంటే ఆ ప్రాంతంలో అధికారంలో మీ పార్టీ ఉంది కదా ఏ విధంగా రిగ్గింగ్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. అర్ధం లేని మాటలు పొంతన లేని సమాధానాలు ఇస్తూ బిజేపిపై బురద చల్లుతున్నారన్నారు. రాయలసీమకు బిజేపి పార్టీ చేసినంత సహాయం ఏ రాజకీయ పార్టీ చేయలేదన్నారు. బిజేపిపార్టీ అభివృద్ధికి మా వంతు కృషి సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,బిజేపి నేత జకీయా ఖానం, బిజేపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,బిజేపిజిల్లా అధికార ప్రతినిధి పాలగిరి శ్రీనివాస కుమార్‌రాజు, పట్టణ అధ్యక్షులు నిర్మల్ కుమార్, చల్లపల్లి నరసింహారెడ్డి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెయిన్ రాజు స్కూల్ నందు 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో 25 మందికి శస్త్ర చికిత్స అందిస్తున్నారు, రాయచోటి మీదుగా ఈ మధ్యాహ్నం బయలుదేరి సోమవారం మధ్యాహ్నంకి శస్త్ర చికిత్సను గావించి తదుపరి వారికి అవసరమైనటువంటి అద్దాలను అందించి తర్వాత తిరిగి వారిని రాయచోటికి చేర్చడం జరుగు తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పి.శ్యామ్ తెలియజేశారు. అనంతరం రీజనల్ చైర్మన్ లయన్ మహమ్మద్ మాట్లాడుతూ అందత్వ నివారణ అర్ధం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఏర్పడిందని అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, గతంలో కూడా ఎన్నో శస్త్ర చికిత్సలు నిర్వహిం చారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉదయం అల్పాహారము మరియు మధ్యాహ్నం భోజనాన్ని అధ్యక్షుడు లయన్ పి శ్యామ్ దాతృత్వంతో అందిం చారని ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ కె మనోహర్ రాజు,లయన్ షంషిర్ వలి,లయన్ శ్రీనివాసులు,లయన్ శ్రీనివాసులు రెడ్డి అలాగే ఎస్వి కంటి ఆసుపత్రి డాక్టర్లు ప్రవళిక, శ్రీలలిత, కౌన్సిలర్ జనని,వాలంటీర్ శ్రీకాంత్ రెడ్డి,క్యాంపు ఇంచార్జీ దిలీప్ పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన నల్ల గంగమ్మ ఆలయం



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండల వాసులే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలోరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడే ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో కొండారెడ్డి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పౌర సరఫరాల శాఖ మంత్రి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: పిసిఎన్ బ్రదర్స్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి విచ్చేయనున్న పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యక్రమాన్ని కూటమి నాయకులు అందరూ విజయవంతం చేయాలని రైల్వేకోడూరు జనసేన సీనియర్ నాయకులు పిసిఎన్ బ్రదర్స్ అన్నారు. ఆదివారం మామిడికాయల యార్డు వద్ద ఉన్న జనసేన కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో జనసేన అధిష్టానం రైల్వే కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పగడాల వరలక్ష్మిని ఎంపిక చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రైల్వేకోడూరు పట్టణంలోని రాజు కన్వెన్షన్ నందు సోమవారం11.00 గంటలకు పగడాల వరలక్ష్మి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అతిరథ మహారథులు , రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, పెద్దలు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి , తాతంశెట్టి నాగేంద్ర తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. అనంతరం భోజన వసతులను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

# అభివృద్ధి వైపు ప్రజల అడుగు

**-టిడిపి లోకి వలసల జోరు -వైసీపీ నుండి టీడీపీ లోకి 70 కుటుంబాలు**

**-మంత్రి మండిపల్లి,పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి ఆధ్వర్యంలో చేరికలు**

**-పసుపు కండువా కప్పి స్వాగతించిన నాయకులు**



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండలం నరవకాటపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు సమక్షంలో వైసిపి సీనియర్ నాయకుల తో పాటు 70 కుటుంబాలు టిడిపి లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పసుపు కండువా లు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి వైపు ప్రజలు అడుగులు వేస్తున్నారని, అందుకే అరాచక వ్యక్తుల కు మద్దతు ఇవ్వకూడదని ఆలోచనతోనే పెద్ద ఎత్తున వైసీపీ నుంచి టిడిపిలోకి నాయకులు చేరుతున్నారని, తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల చూసుకుంటామని, ఒంటిమిట్ట లో టిడిపి గెలుపు ఈ ప్రాంత ప్రజలకు, ప్రాంతానికి, ప్రాంత విశిష్టతకు ఎంతో ముఖ్యమని, ఒంటిమిట్ట అభివృద్ధి చెందిందంటే అది కేవలం చంద్రబాబు నాయుడు గారి వల్లనేనని, మరింత అభివృద్ధి చేసి ఆంధ్ర అయోధ్యగా తీర్చిదిద్ది, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముద్దు కృష్ణారెడ్డికి మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం నరవకట్టపల్లె గ్రామం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ సీనియర్ నాయకుడు పెద్ద వెంకట్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ చిన్న వెంకటరెడ్డి తో పాటు దాదాపు 70 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట లో కూటమి అభ్యర్థి విజయం ఖాయం

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్** ఒంటిమిట్టలో జరుగుతున్న జడ్పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి అయిన ముద్దుకృష్ణారెడ్డి విజయం ఖాయమని జనసేన నేత చంగారి శివప్రసాద్ తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన ఆదివారం నాడు ఆయన ప్రచారం నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థి విజయం సాధించాలని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఆదరించిన వైసిపి అభ్యర్థి చేసింది ఏమీ లేదని, మండలం మొత్తాన్ని భూకబ్జాలతో దోచుకుతున్నారని, ఇప్పుడు ఒంటిమిట్ట ప్రజలు చేసే ఓటు అభివృద్ధికి బాటలు వేస్తుందని ఆయన తెలియజేశారు. కావున ఒంటిమిట్ట ప్రజలు అభివృద్ధి వైపు అడుగు వేస్తూ 12వ తేదీన సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.








# ఒంటిమిట్ట లో కూటమి గెలుపు ఖాయం

**-ముగిసిన ఒంటిమిట్ట ప్రచారం,,**

**-టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు,,**

**-గడప గడపకు పసుపు దళం,,**

**-మారిన సమీకరణాలు -కొనసాగుతున్న వలసలు,,,**

**-విజయంపై ధీమా వ్యక్తం చేసిన టీడీపీ అగ్రనాయకులు,,**







**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఒంటిమిట్ట ఉప ఎన్నిక ప్రచారం ముగిసింది. 12వ తేదీ పోలింగ్ జరగడంతో అధికారులు పోలింగ్కు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. చివరి రోజున టిడిపి అభ్యర్థి ముద్దుకృష్ణరెడ్డి కి మద్దతుగా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ లతో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని గడపగడపకు వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు.

**టిడిపి అభ్యర్థి గెలుపు ఖాయం : చమర్తి**

ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థి గెలుపు ఖాయమని, ప్రజలు కూడా అరాచక వ్యక్తుల కంటే అభివృద్ధి చేసేవారు కావాలని కోరుకుంటున్నారని, 30 ఏళ్లుగా ఇతర పార్టీలను ఆదరించి మండల ప్రజలు ఎంతో నష్టపోయారని, చంద్రబాబు నాయుడు ఎంతో ఉన్నతంగా ఆలోచించి ఒంటిమిట్ట ను ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చేందుకు అనేక చర్యలు చేపట్టారని, నేడు ఒంటిమిట్ట ప్రజలు తెలుగుదేశం అభ్యర్థిని గెలిపిస్తే ఆంధ్ర అయోధ్యగా ఒంటిమిట్టను మార్చేందుకు పెద్ద ఎత్తున నిధులు తీసుకురావచ్చు అని, అభివృద్ధి చేసే పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు సంక్షేమ లభిస్తుందని, ఒంటిమిట్ట ప్రజల తీర్పు మండల భవిష్యత్తును నిర్దేశిస్తుందని ఆయన తెలియజేశారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల ఆదరణ చూస్తుంటే తమకు చాలా సంతోషంగా ఉందని, మార్పు మొదలైతే ప్రజల భవిష్యత్తులో కూడా మారుతాయి అని తెలియజేశారు.





సూర్య
www.suryaa.com
సోమవారం
11 ఆగస్టు 2025

# తప్పిన పెను ప్రమాదం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని మోట కట్ల శివాలయం వద్ద శనివారం రాత్రి ఆగి ఉన్న ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. వివరాలలోకెళితే మూటకట్ట గ్రామం కాకులపల్లి కి చెందిన కొంతమంది భక్తులు ఆటోలో శివాలయానికి వచ్చి ఆటో బయటపెట్టి గుడిలోకి పూజల కొరకు వెళ్లారు పీలేరు వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న లారీ అతివేగంగా ఆగి ఉన్న ఆటోను ఢీకొని కృష్ణుడి విగ్రహం దగ్గరకు దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండలం దేవపట్ల సర్పంచ్ , వైసిపి సీనియర్ నాయకుడు ఆవుల వేణుగోపాల్ రెడ్డి ఆదివారం తుదిశ్వాస విడిచారు. ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట, హామీలను అమలు చేస్తూ నేను ఉన్నాను అంటూ నిత్యం పేద ప్రజలకు అండగా నిలబడి తన వంతు సహాయం చేస్తూ ,ఎంతో పేరు పొందిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితి బాగాలేక మదనపల్లి ఆసుపత్రిలో ఆదివారం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన కుమారుడుకడప డిసియంయస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి పితృవియోగం పొందారు. తండ్రి వేణుగోపాల్ రెడ్డి మృతితో దేవ పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. దేవపట్ల సర్పంచ్‌గా ఉంటూ ప్రజాసేవకే తమ జీవితాన్ని అంకితం చేసిన నాయకునిగా ప్రజల మన్ననలు పొందారు. ఆయన అంత్యక్రియలను ఆయన స్వగ్రామం దేవపట్ల గ్రామం ఆవులు వాండ్లపల్లిలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆవుల కుటుంబ సభ్యులు తెలపారు. పెద్దాయన మృతి చెందడంతో మండల వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

## సుబ్బలక్షుమమ్మ పార్దివాదేహానికి నివాళులు అర్పించిన గుట్ట బాబు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కూనాసి సుబ్బలక్ష్మమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు). పిఎన్ కాలనీ గ్రామం మిన్నమరెడ్డి గారి పల్లి కు చెందిన టిడిపి నాయకులు సింగల్ విండో పర్సన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ తల్లి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినది. ఆదివారం సుబ్బల లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివా ళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలి పారు.ఈ కార్యక్రమంలో మోటకట్ల వెంకటరమణ నాయుడు, కూనాసి హరిప్రసాద్ యాదవ్,మునీంద్ర, చంద్ర తదితరులు పాల్గొన్నారు



# మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని కాపాడుకుందాం

**– పచ్చదనంతో పట్టణాలు హరిత వనాలుగా మారాలి – మదనపల్లె ప్రజలకు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ పిలుపు**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని,మనిషి మనుగడ ఆరోగ్యంగా కొనసాగాలంటే పచ్చదనం మెండుగా వున్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుందని సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ పిలుపునిచ్చారు.ఆదివారం అన్నమయ్య జిల్లా మదనపల్లి యూనిట్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మునిగోపాల కృష్ణ అధ్యక్షతన జరిగింది.ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ పిలుపు మేరకు అమ్మపేరుతొ మొక్క అనే కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటి, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి అవసరం,అవశ్యకతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలు భావితరాల భవిష్యత్తుకు అండగా ఉంటాయని తెలిపారు.చెట్లు సంవృద్దిగా ఉంటే పుష్కలంగా అక్సిజన్ అందడంతో పాటు సకాలంలో వర్షాలు కురిసి,కాలుష్యం నుండి బయటపడి ఆరోగ్యంగా మానవులు మనుగడ సాగించే వీలుకలుగుతుందన్నారు.పర్యావరణ పరిరక్షణ సైతం చెట్లు ఉంటేనే సాధ్యమన్నారు.ఓ వైపు సీనియర్ సిటీజన్స్ తమ సమస్యలపై పోరాడుతూనే సమాజానికి మంచి సందేశం ఇవ్వడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.మదనపల్లి పట్టణంలో విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో హరిత వనంగా మార్చాలని ఆకాంక్షించారు. గొల్లపూడి తిరుపతి రావు,టిఎస్ఏ కృష్ణమూర్తిలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వ్యవసాయ భూములు కాంక్రిట్ జంగిల్స్‌గా మారిపోవడం వలన వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటూ,అతివృష్టి,అనావృష్టి,కరువు,అకాల వర్షాలును ఎదుర్కోవాల్సి వస్తోందని గుర్తు చేశారు. కావున తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగహన పెంచాలని కోరారు.సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లినప్పుడుమాత్రమే విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. పలువురు మహిళా సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రతి ఇంట్లో అమ్మ పేరుతో ఒక మొక్క పెంచాలన్నారు.అలాగే కుటుంబ సభ్యులకు చెట్లు సంరక్షణ బాధ్యతలు చేపట్టే విధంగా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ ఉపాధ్యక్షులు జగన్ మోహన్,కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ ఖాన్,గౌరవ సలహాదారులు ప్రొపెసర్ శ్రీనివాసులు,ఆర్గనైజేషన్ నారా వెంకట రమణ నాయుడు,జిల్లా కమిటీ ప్రతినిధి ధనలక్ష్మి,మహిళాఅధ్యక్షులుసరస్వతి, ప్రేమ,రాధికా బాయ్,మానవతా సంస్థ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి,యోగా మాస్టర్ కృష్ణప్ప,కృష్ణ కుమార్‌తోపాటుసభ్యులు పాల్గొన్నారు.కాగా ఎన్.వి నాయుడునుఆర్గనైజరుగాఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మునిగోపాల కృష్ణ వెల్లడించారు.



## వైభవంగా ముత్తు మారమ్మ జాతర



**నందలూరు మేజర్ న్యూస్:** నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని అరవపల్లి నందు గల శ్రీ ముత్తు మారమ్మ జాతర మహొత్సవం వైభవంగా జరిగింది. జాతర లోనీ మొదటి ఘటం పోతురాజు గ్రామ పొలిమెర్ల నుండి అమ్మ వారి ఆలయం నకు రావడంతో జాతర ప్రారంభం అయింది. మహిళలు పెద్ద సంఖ్యలో అంభలుతో వచ్చి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. మొదటి రోజు గ్రామోత్సవంలో భాగంగా పురవీధుల గుండా బాణసంచా వెలుగుల్లో ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. విచిత్ర వేష ధారణ వేసిన వారు ప్రజలను అలరించారు. రాత్రి మ్యాజిక్ షో లో పిల్లలు సంతోసంగా తిలకించారు.

## సిపిఐ జిల్లా సభకు తరలి వెళ్లిన మండల నాయకులు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మదనపల్లిలో ప్రారంభమైన సిపిఐ జిల్లా రెండవ మహాసభలకు తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం నుండి అధిక సంఖ్యలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 10,11,12 తేదీలలో మదనపల్లె పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు జరుగుతాయని,ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి పి.నారాయణ,జాతీయ,రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధి మరియు సిపిఐ భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు వారు తెలిపారు.



## అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జీర్ణోద్ధరణ కార్యక్రమం

**– హాజరైన టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్**

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,కురబలకోట మండలం,దిగువ బోయ పల్లిలో గ్రామస్తులచే నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ నరసింహస్వామిఆలయంలోస్వామివారి జీర్ణోద్ధరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామస్తులు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆయనకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ శ్రీలక్ష్మీ నరసింహా ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని,జీర్ణోద్ధరణ కార్యక్రమం కన్నుల పండుగలా నిర్వహించారని ప్రశంసించారు.ఆ లక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా ప్రజలు రైతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానన్నారు.ఇంతటి బృహత్తర కార్యక్రమానికి తనను ఆహ్వానించిన దిగువ బోయపల్లి గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగళ్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ,కనసానివారిపల్లి గ్రామఅధ్యక్షులు మల్లికార్జున, రామ్మూర్తి, శ్రీనివాసులు, నరసింహులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఏబీఎన్ ట్రస్ట్ సహకారం

- ఎంపిక చేసిన బీటెక్,ఇంటర్ విద్యార్థులకు ప్రతి ఏడాది ఆర్థిక ప్రోత్సాహం
- ఏబిఎన్ ట్రస్ట్ సూచించే విద్యార్థులను పరిపూర్ణ ప్రయోజకులుగా మార్చుతాం
- మిట్స్ డ్రీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించడం కోసం అనురాధ భాస్కర్ నాయుడు ట్రస్ట్ (ఏబీఎన్) ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగిందని ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టి బోడేపాటి భాస్కర్ నాయుడు ప్రకటించారు. ఆదివారం సొసైటీ కాలనీలో లయన్స్ ఐ హాస్పిటల్ నందు ఏబిఎన్ ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన పేదవిద్యార్థులను ప్రోత్సహిం చడం కోసం నేడు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మిట్స్ డ్రీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి హాజరు కాగా,లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,ఆడిటర్ ప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏబీఎన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బోడేపాటి భాస్కర్ నాయుడు,బోడేపాటి శ్రీనివాసులు దుశ్శాలువ, పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ సందర్భంగా బోడిపాటి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ తాము ఇప్పటికే లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా పేదలకు వైద్య సేవలు అందిస్తున్నామని,అదే విధంగా విద్యాసహాయం కూడ చేయాలనే ఆశయంతో ఏబియన్ ట్రస్టుని ఏర్పాటు చేశామని ప్రకటిం చారు. ఇందులో 90 శాతం మార్కులు సాధించిన పేద బీటెక్ విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బంది అడ్డంకి కాకుండా ప్రతి ఏడాది లక్షరూపాయల చొప్పున,నాలుగేళ్లకు నాలుగు లక్షలు,ఇంటర్మీడి యట్ నందు ఏడాదికి పదివేల రూపాయలు సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు. తమ ట్రస్ట్ సేవలు ఎప్పటికి కొనసాగే విధంగా బ్యాంకులో నగదును డిపాజిట్ చేశామని తెలిపారు. బోడిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా పేద ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రయోజకులుగా మార్చడానికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. ముఖ్య అతిథి మిట్స్ డ్రీమ్డటు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్ విజయ్ భాస్కర్ చౌదరి మాట్లా డుతూ ఎబిఎన్ ట్రస్ట్ సిఫారసు చేసిన విద్యార్థికి 50 శాతం ఫీజు అందిస్తే తాము మరో 50 శాతం జమ చేస్తామని ప్రకటించారు. మిట్స్ స్థాపిం చడానికి,అది డ్రీమ్డ్ టు బి యూనివర్సిటీ నేడు ఈస్థాయిలో నిలబడడానికి కారణమైన గంగారపు సుబ్బిరెడ్డి,రాటకొండ కృష్ణ సాగర్,లోకేష్ సహకారం మరువలేమని గుర్తు చేశారు. మదనపల్లి పేరు చెప్పగానే మిట్స్ గుర్తుకు వచ్చేలా,మదనపల్లి చరిత్రలో నూతన అధ్యాయం లిఖించేలా ముందుకు వెళ్తామని చెప్పారు. మదన పల్లి ప్రజల సహకారం మరువలేమని పేరొ క్నారు. ఏబిఎన్ ట్రస్ట్ సూచించే విద్యార్థుల ను పరిపూర్ణ ప్రయోజకులుగా మార్చుతామని హామీ ఇచ్చారు .గౌతం రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఏబీఎన్ ట్రస్ట్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. ఈ ట్రస్టు ద్వారా మీట్స్ కళాశాలలో వారికి చదువుకునే అవకాశం కల్పించడమే కాకుండా అనంతరం ఉద్యోగాలు ఇప్పించే బాధ్యతలు తీసు కుంటామని వారు ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత బాధ్యతగా మరొక పేద విద్యార్థి చదువుకోవడానికి సహాయం చేయాలని కోరారు. అనంతరం ట్రస్ట్ ఎంపిక చేసిన ఆర్. నగేష్, జి.అమృత, ఎం. మేఘన,పి. రోహిత్,ఎం. విష్ణుప్రియ,మేఘశ్రీ,కె. హివ ం,నితిన్ సాయి రెడ్డి అనే విద్యార్థులకు అతిథులైన విజయ్‌భాస్కర్‌చౌదరి,బోడేపాటి భాస్కర్ నాయుడు, అనురాధ,బోడిపాటిశ్రీనివాస్,ద్వారకనాథ్, విద్యాసాగర్, కోటేశ్వరరావు,డాక్టర్ తేజస్విని, జి.అమరనాథ్ ,శ్రీరామ రవికాంత్ తదితరులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జడ్.సి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,ఆడిటర్ ప్రసాద్,డాక్టర్ నివేదిత,జనసేన పార్టీ నాయకులు రాందాస్ చౌదరి,జంగాల శివరాం,లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు,విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.




# ఇన్ కమ్ ట్యాక్స్ కమిషనరుగా బి.యాదగిరి (ఐఆర్ఎస్)కి పదోన్నతి

– ఘనంగా సన్మానించిన పినాక,కురబ సంఘం సభ్యులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పినాక పీపుల్స్ ఎంపవర్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.యాదగిరి (ఐఆర్ఎస్)కి పదోన్నతి లభించింది. విశాఖపట్టణం ఇన్ కంట్యాక్స్ కమి షనరుగా ఆయన నియమితుల య్యారు. ఈ నేప థ్యంలో పినాక ట్రస్ట్ నిర్వాహకులు కొల్లే రాజారాం, జయశ్రీల ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో ఆదివారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా యాదగిరిని అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్,కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దండు రామాంజులు,బండి రెడ్డెప్ప,లక్ష్మన్న,లలిత కుమారి,బి.వి. రమణ,దుర్గా ప్రసాద్,మర్రిపాటి రమేష్, నరసింహులు, మోహన్, బత్తిన రెడ్డెప్ప తదితరులు శాలువా,పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లె రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, పినాక ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు పోటీ పరీక్ష లకు ఉచిత శిక్షణ అందిస్తూ యాదగిరి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇండియన్ రెవెన్యూ సర్వీసుకు ఎంపికై పలు ఉద్యోగహోదాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించారని,కురబ కులంలో యాదగిరిఓఆణిముత్యంలాంటివాడనికొనియాడారు. ఆభగవంతుడు ఆశీస్సులతో ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని,సేవా కార్యక్రమాల్లో పినాక సంస్థ అగ్రపథాన నిలవాలని ఆకాంక్షించారు. యాదగిరిని ప్రస్తుత విద్యార్థులుఆదర్శంగాతీసుకునిఅనుకున్నలక్ష్యాలని చేరుకోవాలని సూచించారు.




# భాజపా రాష్ట్ర అధ్యక్షుడి జిల్లా పర్యటన దిగ్విజయం

– బి.కొత్తకోట బీజేపీ నాయకుడు పసుపులేటి గోపి హర్షం



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నమయ్య జిల్లా పర్యటన విజయవంతంగా ముగిసిందని బి.కొత్తకోట బిజెపి యువ నాయకుడు పసుపులేటి గోపి హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతన అధ్యక్షుడు పివిఎస్ మాధవ్ పుట్టినరోజు కావడంతో కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తొలిసారి మాధవ్ ఆదివారం రాజంపేట పార్లమెంటుకు విచ్చేసి అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన బిజెపి భారీ ర్యాలీ మరియు భారీ బహిరంగ సమావేశంలో పాల్గొని తన ప్రసంగంతో బిజెపి శ్రేణులలో ఉత్తేజం నింపారన్నారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్,బిజెపి నాయకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ నాగోతు రమేష్ నాయుడు,గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల చైర్మన్ రమణారెడ్డి,చల్లపల్లి నరసింహారెడ్డి, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి తదితరులు హాజరయ్యారన్నారు. ఈ పర్యటనకు తరలివచ్చి జయప్రదం చేసిన బిజెపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పసుపులేటి గోపి వెల్లడించారు.



# చెరువును తలపిస్తున్న కోసువారిపల్లె రోడ్డు..



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** గత వైకాపా ఐదేళ్ల పాలనలో తంబళ్లపల్లె–కోసువారిపల్లె రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో రోడ్డు గుంతల మయంగా మారింది. పలుమార్లు ఫిర్యాదులు చేసిన అప్పట్లో బుట్టదాకల యింది. కోసువారిపల్లె లో పీహెచ్సీ ఉండడంతో పాటు పాల వాహనాలు, స్కూల్ విద్యార్థుల ఆటోలు, ఆసుపత్రి ఉద్యోగులు, రైతులు, ప్రతిరోజు పదుల సంఖ్యలో వాహనాలు వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం చేయాల్సి ఉంది. ఈ రోడ్డు గుంతల మయం కావడంతో వాహనదారులు ఈ వైపు రావడానికి భయపడుతున్నారు. సమీప గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేడు వచ్చిన కూటమి ప్రభుత్వం తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఈ రోడ్డు మరమ్మతులకు యుద్ధ ప్రాతిపదికనచర్యలు చేపడతారని స్థానిక ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

# బయటపడిన విజయనగర కాలం నాటి శిలాశాసనం



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,గాలివీడు మండలం, నూలివీడు గ్రామం కొత్తబండివారిపల్లి సమీపములోని శివాలయం వద్ద భారీ శిలా శాసనం ఉన్నదని స్థానిక నివాసి రిటైర్డ్ హెడ్ మాస్టర్ శ్రీ వేణు గోపాల్‌రెడ్డి తెలియజేయగా శనివారం రోజున పలమనేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేయుచున్నమలసాని ఆంజనేయ రెడ్డి పరిశీలించి వివరాలను మైసూర్‌లోని పురా వస్తు శాఖ డైరెక్టర్ శ్రీ మునిరత్నం రెడ్డికి పంపగా"ఈభారీశాసనంఇంతవరకువెలుగుచూడని విజయనగర చక్రవర్తుల కాలము"నాటిదని,తొందరలోపురావస్తుశాఖ అధికారులను అక్కడికి పంపి ఆశలాశాసనాన్నిపరిశీలించిపూర్తి వివరాలను వెల్లడి చేస్తామని తెలియజేశారు.

## దేవపట్ల సహకార సొసైటీ అధ్యక్షుడిగా కోటేశ్వర్ రెడ్డి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** దేవపట్ల సహకార సొసైటీ అధ్యక్షుడిగా (పిఎసిఎస్ ) మల్లూరు కోటేశ్వర్ రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెంబర్స్‌గా గురిగింజకుంట కృష్ణమనాయుడు రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడును నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా821 పి.ఎ.సి.ఎస్ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. సహకార సొసైటీ ఎన్నికలు జరిగే వరకు వీరు సొసైటీ బాధ్యతలను చేపట్టనున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని సహకార సొసైటీ సంఘాలలో10వేల సభ్యత్వాలతో 27 కోట్ల ఆర్థిక లావాదేవీలు కలిగిన అతి పెద్ద సొసైటీ గా దేవపట్ల సహకార సొసైటీ నిలిచిందన్నారు. దుద్యాల గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన టిడిపి నాయకులు కోటేశ్వర్ రెడ్డి చైర్మన్ గాను గురిగింజ కుంట గ్రామం నాయనవారిపల్లెకు చెందిన గురిగింజ కృష్ణం నాయుడు, ఎస్ సోమవారం గ్రామానికి చెందిన రాళ్లపల్లె వేణుగోపాల్ నాయుడు ఇరువురిని మెంబర్లగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో రాష్ట్ర రవాణా యువ జన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ఎంపికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .రైతులకు అందుబాటులోఉంటూసహకారసొసైటీ ద్వారా ప్రోత్సాహం అందిస్తామన్నారు.


ఒంటిమిట్ట మండల Z.P.T.C ఉప ఎన్నికలో
తెలుగుదేశం పార్టీ తరపున పోటిచేస్తున్న కూటమి అభ్యర్థి కి
సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి
అఖండ మెజారిటీ తో గెలిపించవలసిందిగా ప్రార్థన
పోలింగ్ తేది: మంగళవారం 12-08-2025
శ్రీ॥ ముద్దుకృష్ణారెడ్డి
అద్దలూరి
కూటమి అభ్యర్థి
సైకిల్ గుర్తుకే
మన ఓటు
సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం - అభివృద్ధికి పాటు పడదాం